# మానవ జీవితం

ఒకరోజు పొద్దున్నే దేవుడులేచి మొహం కడుక్కొని జవాన్ని పిలిచాడు రెండు మూడు సార్లు పిలిచినా, ఎవ్వరూ జవాబివ్వలేదు. అప్పుడు దేవునికి; డబ్బు లేకపోవడంవల్ల ఎస్టాబ్లిష్ మెంటు తగ్గించిన సంగతి జ్ఞాపకంవచ్చి, విచారంగా కూర్చున్నాడు.కొంతసేపయింతర్వాత ఒక జవాను ప్రవేశించాడు. అతన్ని చూసి దేవుడిలా ప్రశ్నించాడు....

"మర్త్యలోకం నుంచేనా?"

"చిత్తం"

"ఏమిటి సంగతులు?"

"అంతా అనుకూలంగా వుందండీ! మానవుడు సగం జీవితం నేర్చుకోవటంతోను, మిగిలిన సగం తాను నేర్చుకుంది తప్పని తెలుసుకోవటంతోను గడుపుతున్నాడు...." అన్నాడు జవాను.

"మంచిది కనక ఇప్పట్లో మనకేమీ పరవాలేదన్నమాట! ఇంకా కొన్నాళ్ళ వరకూ మన భుక్తికి లోటు లేదన్నమాట...." అని కులికాడు దేవుడు.